క్లుప్తంగా

గడువులోగా పూర్తి చేయండి


రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీఓ గణేష్

బోనకల్: ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా ధరణి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని ఖమ్మం ఆర్డీఓ జి.గణేష్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన బోనకల్ తహసీల్‌ను సందర్శించి ధరణి పెండింగ్ దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులు పరిశీలించారు. ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో విచారణ చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ చందర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

భట్టి పర్యటన


నూతన వధూవరులను ఆశీర్వదించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ముదిగొండ: మండలంలోని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదివారం పర్యటించారు. కమలాపురానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వనం నరసింగరావు మనవడు వనం అతుల్‌వశిష్ట, రవిచేజస్విని ల వివాహ వేడుకల సందర్భంగా నూతన వధూవరులను భట్టి ఆశీర్వదించారు. అనంతరం పలువురిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ శైలజానథ్, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, సొసైటీ డైరెక్టర్ వనం ప్రదీప్తబాబు, వనం నరసింహారావు, మాతాజీ, కల్యాణ్, రంగదామ్, భద్రారెడ్డి, పుల్లారెడ్డి, బాబురాంరెడ్డిలు పాల్గొన్నారు.

పరామర్శ..

కొణిజర్ల: గత నాలుగు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు హత్యాయత్నానికి పాల్పడగా తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించిన కొణిజర్ల మాజీ సర్పంచ్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు సూరంపల్లి రామారావును రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, జౌళి పట్టుపరిశ్రమల శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా రామారావు ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.

దాసాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

కారేపల్లి: మండలంలోని చర్లపల్లి గ్రామంలో.. దాసాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా.. గ్రామంలో పండుగ వాతావరణం సంతరించుకుంది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

పుల్లయ్య సేవలు అభినందనీయం


కరుటూరి పుల్లయ్యను సత్కరిస్తున్న వాకర్స్

సత్తుపల్లి: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం కళాశాల గ్రౌండ్‌లో స్వచ్ఛందంగా చెత్తను తొలగిస్తున్న కరుటూరి పుల్లయ్యను సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షులు దామెర రమేష్, తుమ్మూరు శ్రీనివాసరావు, బి.సోమయ్య, చిట్లూరి కాంతారావు, శ్రీను, విక్టర్ పాల్, తోట జానకి రామయ్య, చక్రపాణి, బి.మధుసూదన్‌రాజు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్ పనులు పూర్తి చేయాలి..
జేవీఆర్ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో నిత్యం వ్యాయామం చేసే వారి కోసం సత్తుపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. వీటిని సత్వరమే పూర్తి చేసి వాకర్స్ ఉపయోగించుకునే విధంగా అందుబాటులోకి తేవాలని అసోసియేషన్ మున్సిపాలిటీ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

ఏన్కూరు: మండల కేంద్రంలోని గురుకుల విద్యాలయంలోని విద్యార్థులకు పూర్వ విద్యార్థులు ఆదివారం పరీక్ష సామగ్రిని అందజేశారు. పదో తరగతి చదువుతున్న 80 మంది విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు వితరణ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, పూర్వ విద్యార్థులు కృష్ణారావు, బాస్కర్, సీహెచ్ వెంకన్న, ప్రవీణ్‌కుమార్, కృష్ణయ్య, బాస్కర్, సురేష్‌బాబు, శివకుమార్ పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

సత్తుపల్లి నియోజకవర్గంలో..


సత్తుపల్లిటౌన్: పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి


సత్తుపల్లిరూరల్: 15వ బెటాలియన్‌లో పోలియో చుక్కలు వేస్తున్న కమాండెంట్ వెంకటరాములు


తల్లాడలో ఎంపీపీ శ్రీనివాసరావు, వైద్యాధికారి రత్న మనోహర్

సత్తుపల్లిటౌన్/సత్తుపల్లిరూరల్: దేశంలో పోలియో నిర్మూలనకు ప్రజలంతా పల్స్‌పోలియో కార్యక్రమానికి సహకరించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. సత్తుపల్లిలోని బస్టాండ్, ఏరియా ఆస్పత్రిలో చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ వినోద్, ఆర్డీఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ సీతారాం, డాక్టర్ అవినాష్, ఆర్టీసీ సీఐ విజయశ్రీ, ఎంపీడీఓ చిన్న నాగేశ్వరరావు, చల్లగుళ్ల నర్సింహారావు, ఎండి కమల్‌పాషా, గాదె చెన్నారావు పాల్గొన్నారు. అదే విధంగా గంగారం 15వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో కమాండెంట్ పి.వెంకటరాములు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కల్లూరు: మండలంలో చేపట్టిన పోలియో కార్యక్రమంలో 3,410 మంది పిల్లలకు గానూ.. 3,341 మందికి పోలియో చుక్కలు వేయడం జరిగిందని డాక్టర్ నవ్యకాంత్ పేర్కొన్నారు. కల్లూరు ప్రభుత్వాస్పత్రిలో ఎంపీపీ బీరవల్లి రఘు పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలియో కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ నవ్యకాంత్, తబుసుం ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బంది పోలియో వేశారు. కార్యక్రమంలో ఎంపీఓ సురేష్‌బాబు, ఎంపీటీసీలు కొండూరు కిరణ్‌కుమార్, మాదిరాజు లక్ష్మణరావు, వైద్య సిబ్బంది గుండపనేని రామారావు, స్వర్ణలత, పద్మ పాల్గొన్నారు.


పెనుబల్లి: వీఎంబంజర్‌లో పోలియో చుక్కలు వేస్తున్న జెడ్పీ సీఈఓ వినోద్


కల్లూరు: పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ రఘు


కల్లూరురూరల్: కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కల్లూరు ఎంపీఓ సురేష్‌బాబు

కల్లూరురూరల్: మండలంలోని చెన్నూరులో గల పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో 995 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. కల్లూరు మండల పరిషత్ అధ్యక్షుడు బీరవెల్లి రఘు చెన్నూరు ఆస్పత్రిలో చిన్నారులకు చుక్కల మందు వేశారు. కప్పలబంధం గ్రామ పంచాయతీలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పసుపుల కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని చెన్నూరు పీహెచ్‌సీ డాక్టర్ ఇస్రాత్ తపస్సుం, డాక్టర్ నవ్యకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మొబైల్‌రూట్ అధికారి, కల్లూరు ఎంపీఓ సురేష్‌బాబు పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

తల్లాడ: పల్స్ పోలియో కార్యక్రమాన్ని తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, మండల వైద్యాధికారి రత్న మనోహర్ తల్లాడ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. అంబేడ్కర్‌నగర్, తల్లాడలో పోలియో కేంద్రాలను జెడ్పీ సీఈఓ వినోద్ డబ్ల్యూహెచ్‌ఓ ప్రతినిధి గియాస్ సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రఘుపతిరెడ్డి, ఎంఈఓ దామోదరప్రసాద్, సీహెచ్‌ఓ భాస్కర్, సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య పాల్గొన్నారు.

పెనుబల్లి: మండలంలోని వీఎంబంజర్‌లో పోలియో చుక్కల విధానాన్ని జెడ్పీ సీఈఓ ఎస్.వినోద్ ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

వైరా నియోజకవర్గంలో..


వైరా: చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్


కారేపల్లి: భాగ్యనగర్‌తండాలో ఎంపీటీసీ ఈశ్వరీనందరాజ్


చిన్నారికి పోలియోచుక్కలు వేస్తున్న వైద్య సిబ్బంది

వైరా: పల్స్ పోలియోను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ అన్నారు. ఆదివారం వైరాలో చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీహెచ్ వేణు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏన్కూరు: మండల కేంద్రంలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఆదివారం ఎంపీపీ ఆరెం వరలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో 3,250 మంది గాను 3,178కి పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. మిగిలిన వారికి సోమవారం ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి రాములు, డాక్టర్ మౌనిక, సీహెచ్ శివరాజ్, పుణ్యావతి పాల్గొన్నారు.

కొణిజర్ల: మండల కేంద్రం కొణిజర్లలోని సీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో ఆయన చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమల్‌రాజ్ మాట్లాడారు.


కొణిజర్ల: చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్


వైరారూరల్: తాటిపూడిలో..


ఏన్కూరు: పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ వరలక్ష్మి

కార్యక్రమంలో ఎంపీపీ గోసు మధు, జెడ్పీ సీఈఓ వినోద్, డీపీఓ హరికిషన్, తహసీల్దార్ తఫజల్ హుస్సేన్, ఎంపీడీఓ రోజారాణి, ఎంపీఓ ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ రాజేష్, సీహెచ్‌ఓ మధు పాల్గొన్నారు.

కారేపల్లి: మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో 5,136 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాల్సి ఉండగా, 4,571 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయటం జరిగిందని పీహెచ్‌సీ వైద్యాధికారి సురేష్ తెలిపారు.

మధిర నియోజకవర్గంలో..

బోనకల్: మండలంలో నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమంలో నియోజకవర్గ ప్రోగ్రాం ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణ పల్స్‌పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. మండలంలో 2,574 మంది పిల్లలకు చుక్కలు వేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ పున్నం చందర్, వైద్యాధికారి స్రవంతి, ఏపీఎం పద్మలత, ఎంపీపీ సౌభాగ్యం పాల్గొన్నారు.


బోనకల్‌లో..

చింతకాని: మండలంలోని నిర్వహించిన వైద్యాధికారి అల్తాఫ్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 4,338మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు వీరేందర్, కృష్ణారావు, పండరీబాబు, శ్రీనివాస్, అరుణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ: ముదిగొండ, వల్లభిలలో ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జెడ్పీటీసీ పసుపులేటి దుర్గల చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. 2,676మంది చిన్నారులుండగా 2,140మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారని ముదిగొండ పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ అరుణాదేవి తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ వై.రామారావు, ఎంపీఓ సూర్యనారాయణ, సీహెచ్‌ఓ దుర్గా మల్లేశ్వరి, వల్లభి ఎంపీటీసీ బిక్షం పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు పీహెచ్‌సీలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆదివారం డీఎంహెచ్‌ఓ వరికూటి సుబ్బారావు, ఎంపీపీ దేవరకొండ శిరీష, జెడ్పీటీసీ శీలం కవిత, వైద్యాధికారి వీరబాబు ప్రారంభించారు. 3,539 మంది చిన్నారులకు గానూ 3,374 మందికి పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో డాక్టర్ వీరబాబు, డాక్టర్ శశిపూర్ణ, సిబ్బంది కాంతమ్మ, సదాశివరావు, రాణి, సాయిరెడ్డి, అశోక్, వెంకటేశ్వరరెడ్డి, సుధాకర్, గాంధీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఎర్రుపాలెం: బనిగండ్లపాడులో పోలియో చుక్కలు వేస్తున్న డీఎంహెచ్‌ఓ సుబ్బారావు


ముదిగొండ: వల్లభి పీహెచ్‌సీలో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ


చింతకానిలో..

రజకుల అభివృద్ధికి 'కాంగ్రెస్' కృషి

సత్తుపల్లిరూరల్: రజకుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక దోబీఘాట్‌లో రజక సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన వీరివాడ నాగభూషణం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సత్తుపల్లి దోబీఘాట్ చుట్టూ ప్రహరి, ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి, అభివృద్ధికి నిధులు విడతల వారీగా మంజూరు చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, సత్యనారాయణ, రామకృష్ణ, మాధవరావు, తెలంగాణ రజక సేవా సంఘం జిల్లా అధ్యక్షులు బ్రహ్మయ్య, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, కృష్ణయ్య, కృష్ణయ్య, రాధాకృష్ణ, సుబ్బారావు, నర్సింహారావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు, సాంబశివరావు, కోటేశ్వరరావు, రామ్మూర్తి, మున్సిపల్ వైస్ చైర్మన్ సుజలారాణి, కౌన్సిలర్ పద్మజ్యోతి, రాంబాబు, కమల్‌పాషా పాల్గొన్నారు.

నారాయణపురంలో పర్యటన..
తల్లాడ: మండలంలోని నారాయణపురం గ్రామంలో ఆదివారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి పర్యటించారు. ముందుగా గొడుగునూరి లక్ష్మీరెడ్డి నివాసంలో ఉప్పలమ్మ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ వేమిరెడ్డి కృష్ణారెడ్డి గృహంలో తల్లాడ, నారాయణపురం కాంగ్రెస్ నాయకులతో సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా గొడుగునూరి లక్ష్మీరెడ్డి దంపతులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. నాయకులు ఎంపీటీసీ తులిశమ్మ, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రసాద్, నాగిరెడ్డి, వీరనరసింహారెడ్డి, నాగార్జునరెడ్డి, బ్రహ్మారెడ్డి, వెంకటనారాయణరెడ్డి పాల్గొన్నారు.

గత ప్రభుత్వ లోపంతోనే తాగునీటి సమస్య
పెనుబల్లి: మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ నీళ్లు ఇస్తామన్న బీఆర్ఎస్ పాలకులు నీళ్లు ఇవ్వకుండా మోసం చేయడం వల్లే గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నెలకొందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ అన్నారు. పెనుబల్లి మండలంలోని తాగునీటి సమస్య పరిష్కారానికై మంజూరైన రూ.కోటి రూపాయల ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టిన పైపులైను, బోరు, మోటారు పనులకు ఆదివారం ముత్తగూడెం గ్రామంలో శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, స్థానిక నాయకులు మాధవరెడ్డి, మాధవరావు, కృష్ణయ్య, తహసీల్దార్ ప్రతాప్, ఎంపీఓ వాల్మీకి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.


సత్తుపల్లిరూరల్: ప్రమాణ స్వీకారం చేస్తున్న నాగభూషణం, పక్కన ఎమ్మెల్యే రాగమయి

ఒకేసారి నాలుగు కొలువులు


విజయ

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మండలం గంగారం 15వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న సోయం బాలరాజు సతీమణి విజయ ఒకేసారి నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. ఎంఏ బీఈడీ చేసిన విజయ జూనియర్ లెక్చరర్ తెలుగు, పీజీటీ తెలుగు, టీజీటీ తెలుగు, టీజీటీ సోషల్‌లో జాబులు పొందారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఆదివాసి ఉద్యోగ జేఏసీ నాయకులు తిరుపతిరావు, రాజారావు, దారా భీమయ్య, రమాదేవి, కలితి నర్సింహారావు, వంకా వీరస్వామి, జె.రామ్మూర్తి, కొర్రి నగేష్, సోయం నాగేశ్వరరావు, స్నేహాంజలి, అభిలాష్, లత ఆమెను అభినందించారు. కాగా విజయ జేఎల్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.

డిగ్రీ లెక్చరర్ ఫలితాల్లో 7వ ర్యాంకు


జయప్రకాష్‌నారాయణ

ముదిగొండ: మండలంలోని వల్లభికి చెందిన సూరపల్లి సీతారాములు, కోటమ్మ దంపతుల కుమారుడు సూరపల్లి జయప్రకాష్‌నారాయణ ఇటీవల గురుకుల బోర్డు ప్రకటించిన డిగ్రీ లెక్చరర్ ఉద్యోగం సాధించాడు. ఉస్మానియ విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం పూర్తిచేసి 2023లో గవర్నర్ చేతుల మీదుగా యూనివర్సిటీ స్థాయి ఎంఏ తెలుగు గోల్డ్‌మెడల్ అందుకున్నాడు. గురుకుల బోర్డు డిగ్రీ లెక్చరర్ పరీక్ష రాసి తొలిప్రయత్నంలోనే ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

కాంగ్రెస్ నాయకుల ఆందోళన

కొణిజర్ల: మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్ స్థానిక ఇద్దరు ఎంపీటీసీలకు సమాచారం ఇవ్వకుండా కొణిజర్లలో పర్యటించి పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహించారన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉన్నంత వరకే టెంట్ ఉంచారని ప్రజలను ఎండలో నిలబెట్టి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారన్నారు. ఇందుకు కారణమైన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. దీంతో తహసీల్దార్ తఫజల్ హుస్సేన్, ఎంపీడీఓ రోజారాణి, ఎస్ఐ శంకరరావు ఆందోళన కారులతో మాట్లాడి జరిగిన సంఘటన గురించి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.


ఎంపీడీఓ ఎదుట ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవాలి

కల్లూరు: జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని ఖమ్మం రోటరీక్లబ్ సభ్యుడు, గ్రీన్ వారియర్ జేవీఎస్ చంద్రశేఖర్ విద్యార్థులకు సూచించారు. ప్రపంచ వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో ఏర్పాటు చేసిన వన్యప్రాణుల సంరక్షణ సదస్సులో ఆయన ప్రసంగించారు. అడవులు అంతరిస్తే ప్రకృతి విపత్తులు సంభవిస్తాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఈద్గా ప్రారంభం

చింతకాని: మండలంలోని తిమ్మినేని పాలెం గ్రామంలో ఈద్గాను ఖమ్మం నగరం పల్స్ హాస్పిటల్ యాజమాన్యం షేక్ నిజాంఆలీ, డాక్టర్ అన్వర్, షేక్ ఇజాజ్‌లు ఆదివారం ప్రారంభించారు. ఈద్గా నిర్మాణానికి సహకారం అందించిన వారికి ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వైరారూరల్: మండలంలోని సోమవరం ఫీడర్ పరిధిలోని సోమవరం తాటిపూడి, కోస్తాల, జింకలగూడెం, రెబ్బవరం, గొల్లపూడి గ్రామాలకు విద్యుత్ స్తంభాల మరమ్మతుల నిమిత్తం నేడు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ సరఫరాను అంతరాయం కలగనున్నట్లు సంబంధిత శాఖాధికారులు తెలిపారు.

సారూ.. నా గోడు వినండి


ఎమ్మెల్యేకు సమస్య వివరిస్తున్న బాధితుడు భాస్కర్

కారేపల్లి: మండలంలో నిర్వహించిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఆదివారం హాజరైన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ముందు చీమలపాడు గ్యాస్ పేలుడు దుర్ఘటలో కాలు కోల్పోయిన తేజావత్ భాస్కర్ తన బాధలు చెప్పుకుంటూ రోదించాడు. గ్యాస్ పేలి కాలు కోల్పోయిన తనకు ప్రభుత్వం నుంచి కేవలం రూ.2.5లక్షల ఆర్థిక సాయం అందిందని.. కృత్రిమ కాలు ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 4.5లక్షలు చెల్లించలేదని.. బిల్లు చెల్లిస్తేనే హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రి వైద్యులు కాలు ఏర్పాటు చేస్తానన్నారని తెలిపాడు. ఈ విషయమై ఏడాది కాలంగా ప్రభుత్వ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదన్నారు. తనకు కృత్రిమ కాలుతోపాటు ఇల్లు, పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని భార్య స్వప్న, ఇద్దరు కుమారులు ఎమ్మెల్యే ముందు కన్నీరుమున్నీరయ్యారు. స్పందించిన ఎమ్మెల్యే మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన..
కారేపల్లి: మండలంలోని ఎర్రబోడు, మాణిక్యారం, చీమలపాడు, తవిసిబోడు, గేటురేలకాయలపల్లి గ్రామాల్లో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జగన్‌నాయక్, ఎంపీపీ శకుంతల, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మంజుల, సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రప్రకాశ్, రామ్మూర్తి నాయక్, దేవ్లానాయక్, గోపాల్ నాయక్, టోనీవీరప్రతాప్, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, సత్యనారాయణ, పుల్లారావు, శోభారాణి, రాంబాబు, నర్సయ్య, సంతగుడి చైర్మన్ ఐలయ్య పాల్గొన్నారు.

దొడ్డా వెంకటేశ్వరరావుకు పరామర్శ..
వైరా: గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న జిల్లా కాంగ్రెస్ నాయకుడు దొడ్డా వెంకటేశ్వరరావును వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదివారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని ఎస్‌టీయూ జిల్లా కార్యదర్శి సీనియర్ ఉపాధ్యాయుడు దొడ్డా వరప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, సీతారాములు, కట్లరంగారావు, పొదిల హరినాద్, గంగారావు, పాలేటి నరసింహారావు పాల్గొన్నారు.

వైద్యశిబిరం విజయవంతం

కల్లూరు: కల్లూరు బాలాజీ హైస్కూల్‌లో ఆదివారం కృష్ణ స్పీచ్ అండ్ హియరింగ్ క్లీనిక్ మరియు బాలాజీ హైస్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. శిబిరంలో చెవి, ముక్కు, గొంతు, వినికిడి, మెదడు, వెన్నుముక సంబంధిత వ్యాధిగ్రస్తులు 159 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వినికిడి, మాట సంబంధిత వైద్య నిపుణుడు డాక్టర్ వలసాల వెంకట ఉదయ్‌కిరణ్, చెవి, ముక్కు, గొంతు శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ గుడిపూడి రాజేష్, మెదడు మరియు వెన్నెముక శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ తన్మయ్, నిర్వాహకులు బాలాజీ, నరేంద్ర, శ్రీను, కిషోర్, కిరణ్‌కుమార్, పద్మాకర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బోనకల్: మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మేఘశ్రీ హాస్పిటల్‌ను సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా బీపీ షుగర్, కంటి పరీక్షలు, కేన్సర్, దంత వైద్య చికిత్సలకు వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

'ఆరిజిన్స్' ఆస్పత్రి వార్షికోత్సవం



కేక్‌కట్ చేస్తున్న వైద్యురాలు ఝాన్సీరాణి

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని ఆరిజిన్స్ సంతాన సాఫల్య కేంద్రం వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కంకటి ఝాన్సీరాణి కేక్‌కట్ చేశారు. ఈ ఆస్పత్రి సేవలను హైద్రాబాద్‌లో కూడా విస్తరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కరుణాకర్, డాక్టర్ తేజా, డాక్టర్ మాధవి, డాక్టర్ హారిక, రాజేష్ పాల్గొన్నారు.